క్లుప్తంగా

ఓటరుగా నమోదు చేసుకోండి



దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

చేగుంట(తూప్రాన్): ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ గియాసున్నీసాబేగం అన్నారు. మండలంలోని బీకొండాపూర్, బోనాల, ఇబ్రహీంపూర్, రుక్మాపూర్, చేగుంట గ్రామాల్లోని ఓటరు నమోదు కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు కార్యక్రమాలను పూర్తి చేసేలా చూడాలని బీఎల్‌ఓలకు సూచనలు చేశారు. పలు గ్రామాల్లో నూతనంగా ఓటరు నమోదు కోసం తహసీల్దార్ దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ నర్సింగ్‌యాదవ్, సర్వేయర్ రవీందర్ రెడ్డి, ఆయా గ్రామాల బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

కేశునాథుడి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రం అల్లాదుర్గం కేశునాథ స్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠ ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ హాజరై వేదపండితుల ఆధ్వర్యంలో పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ అంజయ్య యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రం మనోహరాబాద్‌లో ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మ ఆలయ స్థలం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరాజ్‌లు, అర్చకులు రాము ఆధ్వర్యంలో భూమికి పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో అర్కల బాలకృష్ణ, తప్పేట బాబు, తూం మల్లేశ్, మర్కంటి స్వామి, వెంకట్, నర్సింలు, రమేశ్, బాలేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన



వెల్దుర్తి(తూప్రాన్): ఓటరు నమోదును పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాస్

వెల్దుర్తి(తూప్రాన్): ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి, హస్తాల్‌పూర్, మాసాయిపేట గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నూతన ఓటరు నమోదు, సవరణలు వంటి వాటిని పరిశీలించి, బీఎల్‌ఓలకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ తులసీరాం, గిర్దావర్‌లు జయభారత్‌రెడ్డి, ధన్‌సింగ్ ఉన్నారు.

చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న కోనం విఠల్

పెద్దశంకరంపేట(మెదక్): హిందువుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్‌పై చర్యలు తీసుకోవాలని మండల బీజేపీ అధ్యక్షుడు కోనం విఠల్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హిందూ మతాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరి కాదని, అతనిపై వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. భారతదేశం ప్రధాని ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో శ్రావణ్, సాయిలు, కృష్ణ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



శివ్వంపేటలోని హైవేపై ఉన్న డివైడర్ అధ్వానంగా మారింది. గడ్డి, మట్టి పేరుకుపోయినా పాలకులు దృష్టి సారించడంలేదు.

- శివ్వంపేట (నర్సాపూర్)

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని సదాశివపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయంలో నవగ్రహ, ధ్వజస్తంభ, లింగమయ్య, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాదిలోని శ్రీజ్యోతిర్వాస్తు విద్యపీఠం వ్యవస్థాపకుడు బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వరశర్మ సిద్ధాంతి, గ్రామ పురోహితుడు మెట్టు రాములుశర్మ ఆధ్వర్యంలో వేదపండితులు పూజలు చేసి, యంత్ర, విగ్రహ ప్రాణప్రతిష్ఠ చేశారు. ఈ సందర్భంగా సదాశివపల్లి, పాపంల్లి, బూరుగడ్డ, కౌడిపల్లి, కంచన్‌పల్లితో పాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరామజపం, శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. సర్పంచ్ శోభనర్సింగారావు, మాజీ సర్పంచ్ వీరయ్య, మత్స్యసహకారం సంఘం అధ్యక్షుడు రాయగిరి, జనార్దన్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. భక్తులకు పాంపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ అన్నదానం నిర్వహించారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరి అమ్మవారితో పాటు, గర్భగుడికి ఎదురుగా ఉన్న బ్రహ్మి, కాళి, వైష్ణవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం చిలప్‌చెడ్ మండలంలోని చిట్కుల్ శివారులో మంజీరా తీరాన వెలసిన శ్రీ చాముండేశ్వరి ఆలయంలో అమ్మవార్లను భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

నల్లపోచమ్మ ఆలయం భక్తులు రద్దీ

కౌడిపల్లి(నర్సాపూర్): తునికిలోని నల్లపోచమ్మదేవి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు శివప్ప, రాజేశ్ ఉదయం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. దీంతోపాటు పలువురు తలనీలాలు సమర్పించారు. వాహనాలకు సైతం పూజలు చేయించారు. అలాగే అమ్మవారిని ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి, సర్పంచ్ సాయిలు, ఉసర్పంచ్ మానిక్యరెడ్డి, మాజీ సర్పంచ్ సాయాగౌడ్, మాజీ ఉపసర్పంచ్ శేఖర్, ఆలయ ధర్మకర్తలు ఏర్పాట్లు చేశారు.



పూజలు చేస్తున్న మహేశ్వరశర్మ, భక్తులు



కౌడిపల్లి(నర్సాపూర్): నల్లపోచమ్మదేవిని దర్శించుకుంటున్న భక్తులు



చాముండేశ్వరీ ఆలయంలో అమ్మవార్లను దర్శించుకుంటున్న భక్తులు

పథకాలు ఆశచూపి..

హవేళీఘనపూర్(మెదక్): తమ పార్టీలో చేరితే బీసీబంధు లాంటి పథకాలు ఇస్తామని చెప్పి బీజేపీ నాయకులను బీఆర్‌ఎస్‌లో చేర్చుకోవడం సిగ్గుచేటని బీజేపీ జిల్లా నాయకుడు ఎక్కల దేవి పాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను ఎన్ని విధాలుగా ప్రలోభపెట్టినా.. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బీసీబంధు పథకం ఇస్తామని చెప్పి పార్టీలో చేర్చుకోవడం హేయమైన చర్య అని అన్నారు.

గురుపీఠంలో ఉపనిషత్ పారాయణం

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని గూడూర్ గ్రామంలో నిర్మించతలపెట్టిన గురుపీఠంలోని బాలాలయంలో ఆదివారం వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఉపనిషత్ పారాయణం చేశారు. హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్ పీఠం నిర్మాణా నికి ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమన్నారు.

నేడు చిన్నశంకరంపేటలో ఎమ్మెల్యే పర్యటన

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలో సోమవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పర్యటించనున్నారని జెడ్పీటీసీ పట్లోరి మాధవిరాజు తెలిపారు. సోమవారం చందంపేట నుంచి సూరారం గ్రామం వరకు బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం కామారం, కోర్విపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తారన్నారు.

దేవేందర్‌రెడ్డిపై ఆరోపణలు సరికాదు



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

నిజాంపేట(మెదక్): దేవేందర్‌రెడ్డిపై ఆరోపణలు చేయడం సరికాదని కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్ అందె కొండల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడుపాయల దుర్గామాత ఆలయంలోని అక్రమానికి గురైన బంగారం విషయంలో వాస్తవం తెలియకుండా మాట్లాడడం సరికాదని తెలిపారు. రాజకీయంగా ఎదురుకునే శక్తి లేక దేవేందర్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారని, ఈ ఆరోపణలు నిజం చేస్తే కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్ పదవీతో పాటు, తన భార్య వైస్ ఎంపీపీ ఇందిరా పదవీ కూడా రాజీనామా చేసి, ముక్కును నేలకు రాస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధరాములు, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు సంగు స్వామి, కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్ అందె కొండల్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, నాగరాజు, రంజిత్, రెడ్డిశెట్టి రవీందర్, గట్కా స్వామిగౌడ్, లక్ష్మీనర్సింలు, అబ్దుల్ హాజీజ్, రామాగౌడ్, తిర్మల్ గౌడ్, లక్ష్మణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందిస్తాం

మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

నర్సాపూర్: రాష్ట్రంలోని పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. ఆదివారం కౌడిపల్లి, హత్నూర, కొల్చారం మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎంఆర్‌ఎఫ్ పథకానికి నిరంతరం నిధులు సమకూరుస్తూ పేదలకు ఆర్థిక సాయం అందేలా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని చెప్పారు. ఆమె వెంట పలువురు బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

కౌడిపల్లి(నర్సాపూర్): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతతో పాటు ముక్తిమార్గం లభిస్తుందని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని సదాశివపల్లిలో నవగ్రహ దేవత, ధ్వజస్తంభ ప్రతిష్ఠలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆలయాల దర్శనంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని చెప్పారు. ఆలయాలు భక్తికి, ముక్తికి మార్గమన్నారు. ఆమెవెంట నాయకులు ఎల్లం, ప్రవీణ్‌కుమార్, కిషోర్‌గౌడ్, మనోహర్‌రెడ్డి, ఉన్నారు. దీంతోపాటు బీఆర్‌ఎస్ నాయకులు నీలం మధు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి దేవతామూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.



చెక్కులు అందిస్తున్న సునీతారెడ్డి

పటాన్‌చెరు టికెట్‌పై సీఎం పునరాలోచించాలి

నీలం మధు

కౌడిపల్లి(నర్సాపూర్): పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ పునఃరాలోచించాలని బీఆర్‌ఎస్ నాయకులు నీలం మధు అన్నారు. ఆదివారం మండలంలోని సదాశివపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కౌడిపల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. సదాశివపల్లి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు ఎమ్మెల్యే టికెట్ ముదిరాజ్‌లకు ప్రకటించకపోవడంపై సీఎం కేసీఆర్ పునరాలోచించాలన్నారు. తనను పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉండాలని అందరూ కోరుతూ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా నీలం మధుకు ఆయన అభిమానులు, మద్దతు దారులు వెంకట్రావ్‌పేట, మహ్మద్‌నగర్, కౌడిపల్లిలో దారి పొడవునా స్వాగతం పలికారు. సదాశివపల్లి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా నీలం మధు ప్రత్యేక పూజలు చేశారు. పురోహితులు మహేశ్వరశర్మ సిద్ధాంతి నీలం మధును ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శాఖయ్య, మల్లేశం, సదాశివపల్లి సర్పంచ్ శోభనర్సింగారావు, మాజీ సర్పంచ్ వీరయ్య, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు సున్నం సతీశ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సదాశివపల్లిలో నీలం మధును గజమాలతో సత్కరిస్తున్న గ్రామస్తులు

భవన నిర్మాణానికి ప్రొసిడింగ్ అందజేత

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని నస్కల్ మున్నూరు కాపు సంఘానికి కమిటీ హాల్ నిర్మాణానికి ఆదివారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఆమె స్వగృహంలో మున్నూరు కాపు కులస్తులకు ప్రొసిడింగ్ అందజేశారు. ఈ మేరకు ఆదివారం చల్మెడ గ్రామానికి ఆకుల దుబ్బరాజయ్యకు నిమ్స్ ఆస్పత్రిలో మోకాలి శస్త్ర చికిత్స కోసం ఎమ్మెల్యే బాధితునికి రూ. 1 లక్ష ఎల్‌ఓసీని అందజేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం సభ్యులు మాట్లాడుతూ.. మండల అభివృద్ధితో పాటు కుల సంఘాలు అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే చూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ఆమెకు మద్దతుగా ఉంటూ భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ కిష్టారెడ్డి, చల్మెడ ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్, రంజిత్‌గౌడ్, నాయిని లక్ష్మణ్, దుర్గయ్య, మున్నూరు కాపు కులస్తులు శ్రీనివాస్, బాలరాజ్, సత్తయ్య, చంద్రయ్య, సుమన్, సంతోశ్, నరేశ్, మల్లయ్య, రాజయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



చల్మెడ గ్రామంలోని ఎల్‌ఓసీని అందిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

శివ్వంపేట(నర్సాపూర్): ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా అన్నారు. జెడ్పీ చైర్మన్ హేమలత సహకారంతో మంజూరైన చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, పలువురు బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.



చెక్కులను అందిస్తున్న జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా

‘మదన్‌రెడ్డికే టికెట్ ఇవ్వాలి’

కొల్చారం(నర్సాపూర్): సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ టికెట్‌ను ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఇవ్వాలని మండల నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జైన్ మందిర్‌లో మండలాధ్యక్షుడు గౌరీ శంకర్‌గుప్తా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికీ రెండు సార్లు అఖండ మెజార్టీతో విజయం సాధించిన మదన్‌రెడ్డికి నియోజకవర్గంలో మచ్చలేని నాయకుడిగా పేరుందన్నారు. నాయకులతో పాటు కార్యకర్తలు, ప్రజలు మదన్‌రెడ్డి నాయకత్వం కోరుకుంటున్నారని ఈ విషయంలో సీఎం ఆలోచించి, మదన్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, రాంపూర్ సర్పంచ్ రామిరెడ్డి, యువజన పార్టీ అధ్యక్షుడు సంతోష్‌రావు, ఖాశీనాథ్, రవితేజ రెడ్డి, రవీంధర్, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

చిన్నశంకరంపేట(మెదక్): మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించమని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు హెచ్చరించారు. ఆదివారం ఈ సందర్భంగా మండల బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఏడుపాయల బంగారం విషయంలో ఈఓకు సంబంధం ఉంటుందని, ఏదైన తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యేకు సంబంధం ఉందని మాట్లాడడం సరికాదని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మంచాల లక్ష్మణ్, బీఆర్‌ఎస్ మండల నాయకులు కుంట నరేశ్, హేమ చంద్రం, జనార్దన్, సుధాకర్‌నాయక్, వడ్ల శ్రీనివాస్, రాధాకిషన్, దుర్గపతి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజు

కొనసాగుతున్న స్వచ్ఛ భారత్



కూచారంలో యూత్ భవనం వద్ద పరిసరాలను శుభ్రం చేస్తున్న యువత

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారంలో నేచర్ ఐకాన్ యువత ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా 281వ వారంలో భాగంగా 1వ వార్డులో వీధులను, యూత్ భవనం వద్ద పరిసరాలను శుభ్రం చేశారు. ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించారు. కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

400 రోజులకు చేరిన దీక్షలు

జగదేవ్‌పూర్(గజ్వేల్): తిగుల్ మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు సోమవారం నాటికి 400 రోజులకు చేరుకున్నాయి. నూతన మండలం చేయాలని కోరుతూ వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మంత్రి హరీశ్‌రావు, జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందించారు. అలాగే కొండపోచమ్మ వరకు పాదయాత్ర నిర్వహించారు. ప్రగతి భవన్‌కు పోస్టు కార్డులు రాసి పంపారు. కానీ ప్రభుత్వం నుంచి స్పందన కరువైంది. తిగుల్‌ను మండలం చేసేందుకు పది గ్రామాలు అనుకూలంగా ఉన్నట్లు తిగుల్ మండల సాధన సమితి సభ్యులు, సర్పంచ్ భానుప్రకాష్‌రావు తెలిపారు. రానున్న సాధారణ ఎన్నికలను బహిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మండల సాధన సమితి సభ్యులు ఉన్నారు.



కొనసాగుతున్న రిలే నిరహార దీక్షలు

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

గజ్వేల్‌రూరల్: నాయీబ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నా యీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి విద్యాకర్ నాయి పిలుపునిచ్చారు. ఆదివారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రగతి పథంలో 10 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హైదరాబాద్ కొత్తపేటలోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఈనెల 5న దశాబ్ది ఉత్సవ నాయీబ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.